www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 5 నవంబర్ 2024

పాల ధర పతనం

పాడి రైతులు కుదేలు

- సిండికేట్ అయిన డెయిరీల యాజమాన్యాలు
- ఒకే సారి ధర రూ.10తగ్గింపు
- అర్థం కాని పరిస్థితిల్లో పాడి రైతులు
- పోషణ భారమైన వేళ రేట్లు తగ్గించడంపై ఆందోళన
- గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతుల డిమాండ్

ప్రజాశక్తి-గంగవరం: చిత్తూరు జిల్లాలో పాడి పరిశ్రమపై ఆధారపడిన వారే అధికం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మంది పాడి రైతులు పశుపోషణను జీవనాధారం చేసుకొని బతుకెళ్లదీస్తున్నారు. వ్యవసాయంలో లాభాలు లేక.. సరిపడా ఉపాధి పనులు లేక పాడి ఆవులను కొనుగోలు చేసి పాల ద్వారా వచ్చిన ఆధాయంతోనే జీవిస్తున్నారు.

ధరలు పతనం

వివిధ డెయిరీ యజమానులు పాడి రైతుల నుంచి గ్రామాల్లో పాలను సేకరిస్తున్నారు. వ్యవసాయంలో పెట్టుబడి కూడా అందని పరిస్థితిల్లో రైతులు పాడిపరిశ్రమ పైనే దృష్టి పెట్టారు. ఎక్కువ మంది పశుపోషణపై ఆధారపడడంతో పాల దిగుబడి అధికంగా పెరిగింది. దీంతో సిండికేట్ అయిన డెయిరీ యజమానులు ఒక్కసారిగా ధరలను తగ్గించేశారు. గతంలో లీటర్‌కు రూ.45చొప్పున చెల్లిస్తుండగా ప్రస్తుతం రూ.10తగ్గించి రూ.35మాత్రమే చెల్లిస్తున్నారు.

కొనుగోలు రేట్లు కుదింపు.. అమ్మకాల ధర రెట్టింపు

పాడి రైతుల నుంచి సేకరిస్తున్న పాలకు డెయిరీ యాజమాన్యాలు లీటరు ధర అత్యల్ప ధరలకు కొనుగోలు చేస్తుండగా.. రెట్టింపు రేట్లుకు మార్కెట్లో విక్రయిస్తున్నారని రైతుల నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. రైతుల వద్ద నుంచి లీటరుకు సుమారు రూ.35చొప్పున సేకరిస్తుండగా తిరిగి డెయిరీ యాజమాన్యాలు లీటర్ ప్యాకెట్ రూ.60పైగా విక్రయిస్తున్నారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అక్కడ అధునాతన పద్ధతిలో పాల క్వాంటిటి, క్వాలిటీని లెక్కిస్తారు. అందులోనూ మోసాలు జరుగుతున్నాయని రైతుల నుంచి అనేక ఆరోపణలు ఉన్నాయి.

పెట్టుబడి, కష్టం జాస్తి..

పాడి రైతులు ఒకొక్క ఆవు సుమారు రూ.70వేల నుంచి రూ.లక్ష పైబడి ధరలకు కొనుగోలు చేస్తున్నారు. వాటికి దాణా ఖర్చులు అంతకంతకూ అధికమైయ్యాయి. అప్పుచేసి పెట్టుబడి పెట్టి కొనుగోలు చేస్తున్న ఆవులను పోషించేందుకు ప్రతి రోజూ కష్టంతో కూడుకున్న పని. తగ్గిన పాల ధరలతో కనీసం కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

భారమైన పశుపోషణ

పాడి పరిశ్రమనే నమ్ముకొని ఇన్నాళ్లూ కాలం నెట్టుకొస్తున్న పాడిరైతులు ధరలు తగ్గించడంతో గగ్గోలు పెడుతున్నారు. పెరిగిన ధరలతో పశుపోషణ భారమవుతున్న వేళ ధరలు పెంచాల్సింది పోయి యాజమాన్యాలు సిండికేటై ఒక్కసారిగా ధరలు తగ్గించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఉన్న పరిస్థితిల్లోనే పశుపోషణ ఇబ్బందిగా మారిన నేపథ్యంలో ధరలు తగ్గించి ఇబ్బందులకు గురిచేయడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కనీసం కూలీకూడా గిట్టడం లేదు..

మాకు ఆరు ఆవులు ఉన్నాయి. రోజుకు 80నుంచి 100లీటర్లు డిపోలో పాలుపోస్తున్నాను. గతంలో 15 రోజులకోసారి రూ.15వేల నుంచి రూ.20వేల వరకూ బిల్లు వచ్చేది. ప్రస్తుతం రూ.10వేలు మాత్రమే వస్తోం ది. 50కిలోల బుస బస్తా రూ.1300, గానుగ పిండి రూ.1700చొప్పున ధర ఉంది. కనీసం దాణాకు కూడా రాబడి సరిపోవడం లేదు.

- నాగరాజు, రైతు, గంగవరం

ధరలు తగ్గించి నిలువునా ముంచేస్తున్నారు..

ఒక్కసారిగా డెయిరీ యజమానులు సిండికేట్ అయి ధరలు తగ్గించేశారు. పాడి రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ఈ విధానం సరికాదు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మినీ డెయిరీ వారి వద్ద చేసిన అప్పు కూడా తీర్చుకోలేని పరిస్థితి. ఇలా అయితే పాడి రైతులు ఎలా బతకాలి. కష్టం మాకు.. ఆధాయాలు డెయిరీలకా.. కనీసం గిట్టుబాటు ధర కల్పించాలి.

శౌరిరాజు, రైతు, గంగవరం

ధరలు తగ్గించడం బాధాకరం

ఊళ్లో ఉపాధి పనులు లేకపోవడంతో అప్పు చేసి పాడి ఆవును కొనుగోలు చేసి డెయిరీకి పాలు పోస్తున్నాం. ముందు ఆశించిన మేరా ధరలు ఉండడంతో గిట్టుబాటు ఉండేది. తగ్గించిన ధరలతో పరిస్థితి ఇబ్బందిగా మారింది. కనీసం వడ్డీలు, కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు. ధరలు తగ్గించడం బాధాకరం. ఈ విషయంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

లక్ష్మీ, పాడిరైతు, గంగవరం

సమస్యలు పరిష్కరించండయ్యా

- కలెక్టరేట్‌కు అర్జీల తాకిడి

అర్జీలు స్వీకరిస్తున్న జేసి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సమస్యలివే పరిష్కరించండయ్యా అంటూ సోమవారం కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, నగర పాలక సంస్థలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు తమతమ సమస్యలను అర్జీల రూపంలో అధికార్ల ముందు పెట్టారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 171అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జెసీ జి.విద్యాధరి ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నగర పాలక సంస్థలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కర వేదిలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నగర ప్రజలు వివిధ సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రాలు అందించారు. పలు సమస్యలపై కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. గతవారం అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించారు.

అంగన్వాడీలను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- జాయింట్ కలెక్టర్‌కి సిఐటియు వినతి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరి అంగన్వాడి ప్రాజెక్టులో అంగన్వాడీ వర్కర్లను, హెల్పర్లను బలవంతంగా రాజీనామా చేయిస్తూ బెదిరిస్తున్న సిడిపిఓ, సూపర్వైజర్లపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్‌కి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ నగరి ప్రాజెక్టులో అక్రమంగా ఇప్పటికే ఇద్దరు దగ్గర బలవంతంగా అధికారులు సంతకాలు పెట్టించుకుని నిలిపివేయడం జరిగింది. ఇంకా 20మందిని బెదిరిస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నారు. మాకు ఎమ్మెల్యే ఆఫీస్‌లో ఫోన్లో వస్తున్నాయని టీడీపీ ప్రభుత్వంలో కొత్తవారిని పెట్టుకోవాలని చెబుతున్నారని అధికారులు నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నియమితులైన అంగన్వాడీ వర్కర్లను హెల్పర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా స్కీం వర్కర్లను తొలగిస్తూ పోతూ ఉండడం ఆనవాయితీగా ఉండడం దారుణం అన్నారు. ఏదైనా తప్పు చేస్తే వారికి మూడుసార్లు మెమో ఇచ్చి తర్వాత షోకాజ్ నోటీస్ ఇచ్చి చర్యలు తీసుకోవాలే తప్ప బెదిరించి సంతకాలు పెట్టించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో కూడా ఈ ప్రాజెక్టులో సిడిపిఓ మహిళా దినోత్సవం సందర్భంగా రాజకీయాలు మాట్లాడించడం జరిగింది. అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా కింది స్థాయిలో ఉన్న వర్కర్లపై చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా ప్రాజెక్టు అధికారి వెంటనే స్పందించి నగరిలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు. వర్కర్లను రకరకాల పద్ధతుల్లో బెదిరిస్తూ తన గుపెట్లో పెట్టుకున్నారని ప్రజాస్వామ్యంలో ఇది ఏంటి అని ప్రశ్నించారు. తొలగించిన వర్కర్ జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తూ కలెక్టర్ ఆఫీస్ నుంచి మాకు లెటర్‌లో వచ్చాయని నగరి ప్రాజెక్టు అధికారులు బెదిరిస్తున్నారని తెలిపారు.

జాయింట్ కలెక్టర్ హామీ

కలెక్టర్ ఆఫీస్ నుంచి ఎలాంటి లెటర్లు పంపలేదని, మీ ఉద్యోగం మీరు చేసుకోండి ఎవరు చెప్పినా ఎలాంటి లెటర్లు రాసి ఇవ్వద్దన్నారు.

హోం మంత్రిని కలిసిన గురజాల

హోం మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హోం మంత్రి తిరుపతి నుంచి చిత్తూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోలీసు అతిధి గృహంలో హోం మంత్రిని కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ఇతరత్రా అంశాలపై చర్చించారు. అనంతరం చిత్తూరు నుంచి అనంతపురానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎస్పీ విఎన్ మణికంఠ చందోలు, పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు కార్జాల అరుణ పాల్గొన్నారు.

చిత్తూరులో 'క'చిత్ర బృందం సందడి

చిత్తూరులో 'క' చిత్ర బృందం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్థానిక గురునాథ థియేటర్లో సోమవారం మధ్యాహ్నం 'క' చిత్రం బృందం పర్యటించింది. ఈ నేపథ్యంలో ఆ సినిమా హీరో కిరణ్ అబ్బువరం అభిమానులతో కలిసి సినిమా చూస్తూ సందడి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన చిత్రాలను ఆదరిస్తూ వస్తున్న చిత్తూరు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో తాను చిత్తూరు నగరంలోని ఒక షార్ట్ ఫిలిం చేశానని, అయితే అనివార్య కారణాలతో ఆ షార్ట్ ఫిలిం రిలీజ్ కాలేదన్నారు. కానీ అదే స్ఫూర్తితో చిత్తూరు కుర్రాళ్ళ బృందం సహకారంతో చిత్ర రంగంలో ప్రవేశించి ఇప్పటికే ఐదు చలన చిత్రాల్లో హీరోగా నటించానన్నారు. తన ప్రతి చిత్రాన్ని ఆదరిస్తున్న చిత్తూరు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు గురునాథ సినిమా థియేటర్ యజమాని బాల గురునాథం ఆయన తనయుడు వసంత వికాస్, థియేటర్ మేనెజర్ మురళి, మెగా విజయలక్ష్మి థియేటర్ ఇన్‌ఛార్జ్ విజయ్‌తో పాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

భూములు యానాదులవి

పట్టాలు పెత్తందారుల చేతుల్లో..

కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్న యానాదులు

నారగల్లు ఎస్టీ కాలనీ యానాదులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు బంగారుపాళ్యం, యాదమరి, గుడిపాల ఇలా అనేక ఎస్టీ కాలనీల నుంచి యానాదులు తమకు న్యాయం చేయాలని తిరుగుతూనే ఉన్నారు. భూములు తమ పేరుపై ఉన్నా పెత్తందారుల చేతుల్లో పట్టాలున్నాయని తమను ఏమార్చి అధికారులను ప్రలోభపెట్టి పెత్తందారులు అక్రమ పట్టాలు పొంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్‌కు తమ గోడు విన్నవించుకున్నారు యానాదులు. గత ప్రభుత్వంలో స్పందన, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పేరు మారినా యానాదుల భూసమస్య మాత్రం పరిష్కారం కాలేదు. జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడిపాల మండలం నారగల్లు పంచాయతీ ఎస్‌టి కాలనికి చెందిన సుమారు 16 కుటుంబాల గిజనలు (యానాదులు) గత 30 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 501లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న రాళ్లు, ముళ్ళ పొదలు తొలగించి చదును చేసుకొని వ్యవసాయం చేసుకుటూ జీవనం సాగిస్తున్నారు. వీరి అనుభవంలో ఉన్న భూములను కొంత మంది అగ్రకులస్తులు దౌర్జన్యం చేసి నారగల్లు గ్రామానికి చెందిన నాగరాజు నాయుడు, చిట్టినాయుడు రెవెన్యూ అధికారులను ప్రలోభపెట్టి అక్రమంగా పట్టాలు పొందారు. ఈ సమస్యలపై 16 యానాది కుటుంబాలు దాదాపు రెండేళ్ళకు పైగా పోరాటం చేస్తున్నారు. కలెక్టర్, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదని బాధిత యానాదులు మణి, సంతానం, కల్పన, విజయమ్మ వాపోయారు. ఇదే తరహాలో బంగారుపాళ్యం మండలం మొగిలి ఎస్టీ కాలనీలో యానాదుల భూములను అక్కడి అగ్రకుల పెత్తందార్లు పట్టాలు పొంది యానాదులను అక్కడి నుండీ తరిమేసే ప్రయత్నం చేశారు. బాధిత యానాదులు సిపిఎం దృష్టికి తీసురావడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి అగ్రకుల పెత్తదార్లు అక్రమంగా ఆక్రమించుకొని పట్టాల పొందిన భూములను రద్దు చేసి యానాదులకు ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు సిపిఎం నాయకత్వం కృషి చేసింది.

ఉపాధి కల్పించండి..

కొండలు, గుట్టల్లో నివాసాలుంటూ, సాగు భూమి లేక, ఎలాంటి జీవనాధారం లేక పస్తులుండాల్సి వస్తోందని తమకు ఉపాధి కల్పించేలా గిరిజన కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజురు చేయాలని అనేక సార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని యానాదులు వాపోయారు. గత నాలుగు వారాలుగా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్వేటి నగరం మండలం, కేశవకుప్పం ఎస్టీ కాలనీకి చెందిన 15 కుటుంబాల యానాదులు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కరవేదికలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి తమకు ఉపాధి అవకాశాలు కల్పించి జీనాధారం చూపాలని వేడుకున్నారు. గిరిజన కార్పొరేషన్ ద్వారా రాయితీపై రుణాలు మంజూరు చేయాలని కోరారు. జ్యోతి, చిన్నక్క, వల్లెమ్మ, శోభ, పి.నీల, కె.జ్యోతి, యం.నాగమ్మ, పి.చిట్టెమ్మ, పి.రఘు, పి.దుర్గ, వెంకటరామయ్య ఉన్నారు.

వెదురుకుప్పం: ప్రజలు వివిధ గ్రామాల నుంచి సమస్యలతో సోమవారం మండల కార్యాలయానికి అధిక సంఖ్యలో వచ్చారు. రెవెన్యూ సమస్యలే అధికంగా ఉండడంతో తహశీల్దార్ కార్యాలయం వద్ద అర్జీలతో క్యూ కట్టారు. ఈ విషయంపై తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి అర్జీకి పరిష్కారం చూపడానికి కృషి చేస్తామన్నారు.

సిఆర్‌జి కమిటీ ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటప్రసాద్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ నేతృత్వంలో సిఆర్‌జి (కమ్యూనిటీ రిసోర్స్ ఆర్గనైజేషన్) ఆన్‌హెచ్‌ఐవి, వారి సమస్యల స్ట్రెంతన్ కోసం త్వరలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సోమవారం డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమావేశంలో డాక్టర్ వెంకటప్రసాద్ తెలపారు. ఈ కమిటిలో ఆడ, మగ సెక్స్ వర్కర్లు, ట్రాన్స్‌జెండర్స్, హెఐవి పాజిటీవ్ ఉన్నవారు, వారి కలసి జీవిస్తున్నవారు, క్రింద తెలిపిన వారితో జరుపబడునని తెలిపారు. స్థానిక స్వచ్ఛంద సేవ సంస్థలు ఉంటారని తెలిపారు. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ కమిటీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మీటింగ్ జరిపి వారి సమస్యలను నివృత్తి చేయడానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ ఎన్‌జీవో సభ్యులు హెచ్‌ఐవి స్టాఫ్ పాల్గొన్నారు.

పోలీస్ మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పోలీస్ మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా అదుకుంటామని ఎస్పీ మణి కంఠ చందోలు తెలిపారు. ఐరాల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఈ ఏడాది అక్టోబర్ 23న అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ రాణికి పోలీస్ సహాయనిధి నుంచి లక్ష రూపాయల చెక్కును ఎస్పీ మణికంఠ చందోలు ఎస్పీ కార్యాలయంలో అందజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

అవగాహన పోస్టర్లును ఆవిష్కరిస్తున్న జేసి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ మార్గాలపై అవగాహన ఎంతో ముఖ్యమని జెసీ జి.విద్యాధరి పేర్కొన్నారు. చిత్తూరు కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరంలో సోమవారం ఇంటర్నేషనల్ సెక్రటరీ ఇరుదుస్వామి సారధ్యంలోని కాన్సోరియమ్ ఆఫ్ హెల్త్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ (చి- హై), పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ పోస్టర్లు ఆవిష్కరించారు. జెసీ విద్యాధరి మాట్లాడుతూ కాన్సోరియమ్ ఆఫ్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సి - హాయ్) సంస్థ, పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా వ్యాప్తంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ మార్గాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతి, ఐసిడిఎస్ పీడీ హేమావతి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడడుగుల ఎత్తు.. ముచ్చటైన రూపం

- పుంగనూరు పశువు.. ప్రపంచంలోనే ప్రత్యేకం!
- ఆవు గిత్తైనా.. భలే గిరాకీ
- పాలల్లో రుచి, ఔషధ గుణాలు ఎక్కువ
- పోషణ ఖర్చు తక్కువే అంటున్న రైతులు
- ఎందుకంత ఖరీదు.. ఏంటా లాభాలు..?
- పుంగనూరు ఆవు ప్రత్యేకతపై చదవండి ఈ కథనం

ప్రజాశక్తి- పుంగనూరు:

కేవలం మూడడుగులే ఎత్తు.. చూడముచ్చటైన రూపం. కమ్మని ఔషధ గుణాల పాలను ఇస్తుంది.. పోషణ ఖర్చు తక్కువే. మార్కెట్‌లోనూ భలే గిరాకీ. పెంచి పోషిస్తే లక్షాధికారులు కావడం గ్యారెంటీ.. పుంగనూరు ఆవులో అంత గొప్పదనం ఏంటి.. అన్ని ప్రత్యేకతలేంటో అనుకుంటున్నారా.. అయితే ఈ కథ చదవండి.

చిత్తూరు జిల్లాలో పశుపోషణపైనే ఆధారపడిన వారే ఎక్కువ. గేదెల శాతం తక్కువే. ఉన్న పశువుల్లోనూ అధికంగా పుంగనూరు ఆవులే ప్రధాన్యత, ప్రత్యేకమైనవి. దేశ వ్యాప్తంగా ఒంగోలు గిత్తలు, గిరి ఆవులు వంటి పశు జాతుల్లో పుంగనూరు గోవు ప్రపంచంలోనే ప్రత్యేకమైంది. చూడ ముచ్చటైన రూపం..

పొట్టిగ, ముచ్చటైన రూపంతో చూడగానే ఆకర్షిస్తాయి. తొలిసారి చూసిన వారైతే ఆవునా, దూడనా అనే తికమకపడుతుంటారు. ఎందుకంటే ఇవి సాధారణ ఆవు దూడ సైజులో ఉంటాయి. ముడు అడుగుల ఎత్తు (70 నుంచి 90సెంటీ మీటర్లు) ఉంటాయి. 120 నుంచి 200 కిలోల భరువు మాత్రమే ఉంటాయి. చిన్న కొమ్ములు, వెడల్పైన నుదురు, నెల తాకే తోక, ఎక్కువ సంఖ్యలో బూడిద, తెలుపు రంగుల్లో ఉండడం వీటి ప్రత్యేకం.

ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటాయి..

ప్రతికూల పరిస్థితులను కూడా ఈ ఆవులు తట్టుకోగలవని నిపుణులు చెబుతున్నారు. బాహ్యలక్షణాలే కాకుండా జన్యుపరమైన లక్షణాలు కూడా ఈ జాతిని నిర్ధారిస్తాయంటున్నారు. ఈ జాతి ఆవులు ఎంతటి ఎండనైనా, ఎలాంటి చలినైనా తట్టుకుని జీవించగలవు. సాధారణ ఆవులకు, పుంగనూరు ఆవులకు.. చాలా వ్యత్యాసం ఉంటుంది. పుంగనూరు ఆవులకు.. వాసన పసిగట్టే సామర్థ్యం ఉంది. ఈ సామర్థ్యంతో ఎక్కడికి వెళ్లినా కూడా తిరిగి అదే మార్గంలో వెనక్కి వచ్చేయగలగడం వీటి ప్రత్యేకత.

పాలల్లో ఔషధ గుణాలు

పుంగనూరు ఆవు పాలలో ఔషధ గుణాలు ఉంటాయని స్థానిక రైతులు, నిపుణులు చెబుతున్న మాట. ఈ పాలు చాలా రుచిగా ఉంటాయి. మామూలు ఆవు పాలలో 3.5 శాతం వెన్న ఉంటే ఈ ఆవు పాలలో 6 నుంచి 8 శాతం వెన్న ఉంటుంది. ఈ పాలు సుగంధ వాసనలతో, ఆయుర్వేద గుణాలతో ఉంటాయి. ఈ పాలలో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉంటాయని స్థానిక రైతులంటున్నారు.

పోషణ ఖర్చూ తక్కువే..

వీటికి జబ్బులను తట్టుకునే గుణం ఎక్కువగా ఉండడంతో పాటు తక్కువ మేత మేస్తాయని రైతులుంటున్నారు. వీటిని తక్కువ ఖర్చుతో పెంచవచ్చు. ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా తట్టుకునే గుణం వీటిలో అధికంగా ఉందని పాడి రైతులు చెబుతున్నారు.

ఇంట్లో ఉంటే మంచిదనే సెంటిమెంట్..

పుంగనూరు ఆవు ఇంట్లో ఉంటే మంచిదన్న సెంటిమెంటుతో కూడా కొందరు ఇప్పుడు ఈ ఆవులను పెంచుతున్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి అభిషేకంలో కూడా ఈ పాలను వాడుతున్నారు. దేశవాళి జాతితో పోలిస్తే సంకరజాతి పశువుల్లో పాల దిగుబడి ఎక్కువగా ఉండడం వల్ల వాటివైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో, క్రమేపి దేశవాళి ఆవులు అంతరించి పోతున్నాయి. అందులో ప్రధానమైనది పుంగనూరు జాతి ఆవు. దీన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రైతులంటున్నారు.

భలే గిరాకీ..

ప్రపంచ దేశాల్లో అనేక రకాల ఆవులు ఉన్నప్పటికీ.. పుంగనూరు ఆవులకు ఉన్నంత గిరాకీ.. మరే ఆవులకూ లేదంటారు. సాధారణ ఆవుల మాదిరిగా కాకుండా ఈ ఆవులు కేవలం మూడు అడుగుల పొడవు ఉండి.. ముద్దుగా, ఆకర్షణీయంగా ఉంటాయి. పుంగనూరు ఆవులకు ఎంత డిమాండ్ ఉందంటే.. 2007లో వీటి ధర కేవలం వేలల్లో పలికేది. కానీ ప్రస్తుతం వీటి ధర మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకూ పలుకుతోంది. పుంగనూరు ఆవుతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పోస్టల్ స్టాంపును కూడా విడుదల చేసింది.

బెండ సాగు.. భలే బాగు



- 365 రోజులూ డిమాండ్ ఉన్న సాగు
- అన్ని కాలాల్లో పండించవచ్చు
- ఆసక్తి చూపుతున్న రైతులు

కూరగాయల మార్కెట్‌లో 365రోజులూ డిమాండ్ ఉన్న ఏకైక సాగు బెండ. దీనికి సమయం, కాలం, నెలలు అవసరం లేదు. ఏ సీజనల్‌లోనైనా ఈ సాగు చేసుకోవచ్చు. బెండకాయ మాత్రం అన్ని కాలాల్లోనూ సాగుకు అనుకూలమైంది. అంతే కాకుండ లాభదాయకం కూడా. ప్రస్తుత కాలంలో కూరగాయలు సాగుచేసే రైతులపాలిట వరంగా మారుతుంది. రుతువు ఏదైనా విరగ్గాసే ఈ పంట.. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించవచ్చు.

ప్రజాశక్తి-విజయపురం(నగరి): నగరి నియోజకవర్గంలో రైతులు అధికంగా బెండ సాగు చేసి లాభం పొందుతున్నారు. విజయపురం, నింద్ర, నగరి, పుత్తూరు, వడమాలపేట సుమారు 100 హెక్టార్ల పైగా బెంగ సాగులో ఉంది. తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన నగరి, విజయపురం మండలంలో అధికంగా బెంగ సాగులో ఉంది. ఇక్కడ సాగు చేసిన కూరగాయలను పక్క రాష్ట్రమైన తిరుత్తణి, కొయంబేడు మార్కెట్‌లో తరలిస్తుంటారు. మార్కెట్ రవాణా సౌకర్యం ఉండటంతో రైతులు కూరగాయలు సాగులో ఆసక్తి చూపుతున్నారు. అందులో ఎక్కువగా బెండ సాగు చేస్తున్నారు.

మార్కెట్‌లో స్థిరమైన రేటు

బెండకాయలకు మార్కెట్‌లో ఎప్పుడూ స్థిరమైన రేటు ఉంటుంది. దీంతో చాలామంది రైతులు బెండ సాగు చేయడానికి ముందుకు వస్తున్నారు. తగిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు పాటిస్తే ఎకరానికి 10 నుంచి 12 టన్నుల దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. బెండ సాగు, మెలకువలు, సస్యరక్షణ చర్యలు తెలుసుకుంటే మంచి దిగుబడితో పాటు లాభాలు పొందవచ్చు.

అనుకూలమైన నేలలు

ఉదజని సూచిక 6.0 నుంచి 6.8 వరకు ఉండే నేలలు బెండ సాగుకు అనుకూలంగా ఉంటాయి. సేంద్రియ పదార్థాలతో సమద్ధిగా ఉన్న వదులైన, మెత్తని, బాగా ఆరిన ఇసుక నేలల్లోనూ బెండ విరగ కాస్తుంది. సారవంతమైన ఒండ్రు నేలలు, తేలికపాటి నల్లరేగడి నేలలు, గరుప నేలల్లోనూ అధిక దిగుబడి సాధించవచ్చు. అయితే, క్షార స్వభావం ఉన్న నేలలు, ఉప్పు నేలలు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని నేలల్లో బెండ సాగు మంచిది కాదు. పంట వేయడానికి ముందే భూసార పరీక్షలు, నీటి నాణ్యత పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం.

బెండ రకాలు

బెండలో అనేక రకాలున్నాయి. అయితే, వాతావరణానికి అనుకూలమైన రకాలను ఎంచుకోవడం వల్ల ఎక్కువ దిగుబడులు పొందవచ్చు. మార్కెట్‌లో సుమారు 10రకాల బెండ విత్తనాలు ఉన్నాయి. అందులో సాధారణంగా మన ప్రాంతాల్లో ఆకుపచ్చ బెండకాయ, ఎర్ర బెండ కాయలు ఎక్కువగా సాగులో ఉంది. ఆకు పచ్చ బెండకాయ రెండు రోజులకు ఒక సారి కోస్తారు. ఎర్ర బెండ కాయలు మూడు రోజులకు ఒక సారి కోస్తారు. అయితే ఎర్ర బెండకాయలో ఎక్కువ గుజ్జు ఉండటంతో పోషకాలు అధికంగా ఉంటుంది. ధర కూడా బాగుంటుంది.

విత్తనశుద్ధి

కిలో బెండ విత్తనానికి 5గ్రా. ఇమిడాక్లోప్రిడ్, తర్వాత 10గ్రా. ట్రైకోడెర్మా విరిడితో కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. నాటడానికి 24గంటల ముందు ట్రైకోడెర్మా ఎస్పీపీ (4-10గ్రా. / కేజీ విత్తనానికి), సూడోమోనాస్ ఎస్పీ (10 గ్రా./ కేజీ విత్తనానికి) సమపాళ్లలో కలుపుకొని, విత్తన శుద్ధి చేయాలి. వీటిని రాత్రంతా తడి ఆరనిచ్చి, మరుసటి రోజు విత్తుకోవాలి.

నేల తయారీ

హైబ్రిడ్ రకాలు ఎకరానికి ఒక కిలో చొప్పున, సాధారణ రకాలైతే ఎకరానికి రెండు నుంచి మూడు కిలోల చొప్పున అవసరం అవుతాయి. విత్తుకొనే ముందు భూమిని నాలుగైదుసార్లు కలియ దున్నాలి. ఆఖరి దుక్కిలో ఎకరానికి ఎనిమిది నుంచి పది టన్నుల పశువుల ఎరువు, 30కిలోల భాస్వరం, పొటాష్ చొప్పున వేసుకోవాలి. సాళ్ల మధ్య 60సెం.మీ., మొక్కల మధ్య 30సెం.మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి. విత్తిన వెంటనే నీరు పెట్టి, నాలుగైదు రోజుల తర్వాత రెండో తడి ఇవ్వాలి. మొలకలు వచ్చిన తర్వాత పాదుకు ఒక మొక్కను ఉంచి, మిగతావి తీసేయాలి.

నీటి యాజమాన్య పద్ధతులు

బెండ సాగులో నీటి యాజమాన్య పద్ధతులను తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. విత్తనాలు విత్తిన వెంటనే నీరు పెట్టాలి. ఆ తర్వాత నేల రకం, వాతావరణ పరిస్థితులను బట్టి నీటి తడులు ఇవ్వాలి. నల్లరేగడి నేలల్లో అయితే ప్రతి ఐదారు రోజులకు నీరు అందించాలి. పూత, కాయ దశల్లో మొక్కలను నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి. లేకుంటే, కాయ పరిమాణం, దిగుబడిపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ నీరు తక్కువగా ఉన్నట్లయితే బిందు సేద్యం పద్ధతిని ఆశ్రయించడం మంచిది.

కోత, దిగుబడి

బెండ విత్తనాలు వేసిన 45 నుంచి 55 రోజులకు మొదటి కోత వస్తుంది. 130 రోజుల వరకు దిగుబడిని ఇస్తుంది. ప్రతి రెండు మూడు రోజులకోసారి తప్పకుండా కాయలను కోయాలి. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే, ప్రతిరోజూ ఎకరానికి 100కిలోల నుంచి 150కిలోల వరకూ దిగుబడి వస్తుంది. మార్కెట్లో కనీస ధర కిలోకు రూ.30 నుంచి రూ.40 వరకూ ఉన్నా, లక్షలకుపైగా ఆదాయం ఆర్జించవచ్చు.

కలుపు నివారణ

ఇది దీర్ఘకాలపు పంట. పంటకాలంలో సుమారు మూడు నుంచి నాలుగుసార్లు కలుపు తీయాల్సి ఉంటుంది. విత్తనాలు వేసిన రెండు వారాలకు కలుపు నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఆ తర్వాత సమస్యను బట్టి కలుపును తొలగించుకోవాలి. తోట పూర్తిగా పెరిగే వరకూ, మొక్కల వద్ద మట్టిని పారతో పైకి ఎగదోయాలి. కలుపు సమస్య, కూలీల సమస్య ఎక్కువగా ఉన్నప్పుడే రసాయన మందులు వాడాలి. కలుపు సమస్య ఎక్కువగా ఉండే నేలలైతే ఎకరానికి 100 లీటర్ల నీటిలో 500 మి.లీ. పిండి మిథాలిన్ కలిపి, విత్తనం నాటిన మరుసటి రోజే నేలపై పిచికారీ చేయాలి.

స్థిరమైన ఆదాయం..

ఏడాది పొడవునా సాగయ్యే కూరగాయల పంట బెండ. నాలుగు నెలల కాలపరిమితి ఉండే ఈ పంటలో, హైబ్రిడ్ రకాలు అందుబాటులోకి వచ్చాక, ఏడాది పొడవు సాగు చేసుకోవచ్చు. మార్కెట్‌లో హైబ్రిడ్ రకాలు అందుబాటులో ఉండటం వల్ల రైతులకు స్థిరమైన ఆదాయం వస్తున్నది. సకాలంలో పోషకాలు అందించి, తగిన మెళకువలు పాటిస్తే బెండలో మంచి దిగుబడి సాధించవచ్చు.

కలిసికట్టుగా అభివృద్ధికి ముందుకు సాగండి

ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-రామకుప్పం: సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధికి అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి సుబ్రమణ్యం అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు పుష్కలంగా ఉన్నాయని, సమస్యలు ఉంటే గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం, శీతాకాలంలో కావటంతో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అదేవిధంగా తాగునీటి ట్యాంకులు శుభ్రపరిచి, తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సురేష్, ఎంపిడివో లక్ష్మీ కాంత్, తహసీల్దార్ బాబు, జడ్పీటీసీ నితిన్, పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి

ప్రజాశక్తి- వి కోట: టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వి కోటలో సోమవారం ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో 18గ్రామ పంచాయతీలకు సంబంధించిన టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన నాలుగు నెలలుగా నూతన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకి దక్కిందని, వాటి అమలు బాధ్యతలు ప్రతి టీడీపీ కార్యకర్త స్వీకరించాలన్నారు. మండల పరిధిలో ఇటీవల మంజూరు చేసిన నూతన రోడ్ల నిర్మాణాల పనితీరును సమీక్షించారు. ప్రజలకు అవసరమైన



నాయకులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి

అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంజూరైన పనులను క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులు చొరవ తీసుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అధినేత ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ రామ చంద్ర నాయుడు, నేతలు రాంబాబు, ఈశ్వర్ గౌడ్, చౌడప్ప, ధీరజ్, విశ్వనాథ్ పెద్ద ఎత్తున నేతలు పాల్గొన్నారు.

మూడు నెలలుగా జీతాలు అందక అవస్థలు

- 108 సిబ్బంది

ప్రజాశక్తి-వి కోట: మండల పరిధిలో 108లో పనిచేస్తున్న ఉద్యోగులు గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో 108 సిబ్బంది సోమవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ 24 గంటలు రేయనక పగలనక ఎండనక వాననక పనిచేస్తున్న 108 ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు లేక అల్లాడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఎందరో ప్రాణాలని కాపాడిన 108 ఉద్యోగులు దసరా దీపావళి పండగలలో పస్తులు వుండాల్సిన పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 108 నిర్వహణ బాధ్యతలు చేపట్టిన అరబిందో యాజమాన్యం గత నాలుగు సంవత్సరాలుగా ఎప్పుడూ ఒక్కసారి కూడా సమయానికి జీతాలు ఇచ్చిన చరిత్రలేదన్నారు. ఎంఒయు ప్రకారం ప్రతి

నిరసన వ్యక్తం చేస్తున్న 108సిబ్బంది

నెల 5వ తేదీ లోపల వేతనాలు చెల్లించాల్సి వున్నా ఒక్క నెల కూడా సమయానికి జీతాలు ఇవ్వలేక పోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని పెండింగ్ జీతాలు అలవెన్సులు, ఇంక్రిమెంట్లు ఇప్పించి ప్రభుత్వమే 108సర్వీసును నిర్వహించాలని 108 ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.శంకర్ నారాయణ, సభ్యులు బి ధనపాల్, టి శివభూషణం, పావని, గౌస్, రెడ్డి జిలానీ తదితరులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-సదుం: మామిడి, టమోటా పంటలు సాగు చేసే విధానాలు పైన, పంటలను ఆశించే చీడపురుగుల నివారణ చర్యలపైన రైతులకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం సదుం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సదుం, సోమల, చౌడేపల్లి ఇన్‌ఛార్జ్ ఉద్యాన అధికారిణి సంతోషి కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి, శాస్త్రవేత్తలు రానున్నట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సుకు మామిడి, టమోటా రైతులు హాజరు కావలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

మండల ఏపీవోగా మురుగేషన్

ప్రజాశక్తి-పెద్దపంజాణి: పెద్దపంజాణి మండల నూతన ఏపీఓగా మురుగషన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీవోగా గతంలో పనిచేస్తున్న చిన్న రెడ్డమ్మ చౌడేపల్లికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఏపీఓ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకంలో మరిన్ని పనులు చేయించి, ఉపాధి కూలీల పెంచుతానని అన్నారు. అదే విధంగా మండలంలోని జాబ్ కార్డు లేని వారు తప్పకుండా జాబ్‌కార్డులకు నమోదు చేసుకోవాలని అందుకు అవసరమైన వివరాలు సమీప ఫీల్డ్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బందితో సంప్రదించాలని కోరారు.

బిపిఎం నాగరాజుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-సదుం: మండల పరిధిలోని రెడ్డివారి పల్లికి చెందిన నాగరాజ గత కొన్ని సంవత్సరాలుగా సదుం బ్రాంచి పోస్ట్ ఆఫీస్‌లో బిపిఎంగా పనిచేస్తూ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను సదుం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మణి ఆధ్వర్యంలో సదుం పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సహ ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిడిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నారాయణరెడ్డి, రెడ్డివారిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగింపు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ముత్తుకూరు గ్రామ పరిధిలో పుంగనూరు - పలమనేరు జాతీయ రహదారి నుంచి ముత్తుకూరు గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగిస్తున్నట్లు స్థానిక నాయకులు టిఎం మంజునాథ్ అన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఎక్కువగా రోడ్డును ఆక్రమించి కనపడకుండా ఉన్నందువలన వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించారు. తన సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు తొలగిస్తున్నట్లు ముత్తుకూరు టిడిపి నాయకులు మంజునాథ్ తెలిపారు. ఆయన చేస్తున్న కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

రాయితీ కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలోని దివ్యాంగులు ఏదైనా సొంత వ్యాపారం, గుర్తింపు కలిగిన ప్రైవేటు సంస్థలలో పని చేస్తూ సొంత మూడు చక్రాల మోటరు వాహనాలు గల శారీరక దివ్యాంగుల నుంచి పెట్రోల్ /డీసెల్ రాయితీ కోసం ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ, అధికారి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులతో పాటు సదరం మెడికల్ సర్టిఫికేట్, తెల్లరేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా పుస్తకం మొదటి పేజి, వ్యాపారం, సంస్థలలో పని చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్య క్రమంలో మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 08572-296506 (చిత్తూరు) ఫోన్ నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

రెవెన్యూలో తప్పిదాలను సరి చేయండి

- సిపిఎం సభ్యులు మురళి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రెవెన్యూ శాఖలో తప్పిదాలను సరి చేయాలని సిపిఎం నాయకులు మురళి అన్నారు. సోమవారం బంగారుపాళ్యం తహశీల్దార్ కార్యాలయంలో గత ప్రభుత్వ హయాంలో దళారుల అడ్డగామారి పేద రైతుల సాగు భూములు రికార్డుల తారుమారులు జరిగాయని పేదలకు ప్రభుత్వ భూమిలో ఇచ్చే ఇళ్ల స్థలాలు దళారుల గుప్పెట్లో పెట్టుకొని లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని తహశీల్దార్‌కి వివరించారు. ఈ సమస్యలు సిపిఎం పార్టీ దృష్టికి వచ్చి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు ఇదివరకే ఫిర్యాదు ఇచ్చి ఉన్నామన్నారు. బంగారుపాళ్యం మండలంలోని మొగిలి ఎస్‌టిల భూ ఆక్రమణ టేకు మంద పేద రైతుల భూముల రికార్డులు తారుమారు తగ్గువారిపల్లి పంచాయతీలో జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల పంపిణీలో అవినీతి, కొత్తపల్లి గ్రామంలోని ఇళ్ల స్థలాలనకిలీ

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

పట్టాలు తదితర సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ తప్పిదాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు హెచ్ ఓబుల్ రాజు, బంగారు మురళిలు బంగారుపాళ్యం మండల తహశీల్దార్‌ను గ్రీవెన్స్ డే సందర్భంగా కలిసి విన్నవించారు. పై సమస్యలపై తహశీల్దార్ స్పందిస్తూ సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సామాజిక తనిఖీకి సహకరించండి

- ఏపీవో అశోక్ రెడ్డి

ప్రజాశక్తి-వి కోట: మండల పరిధిలోని 18 పంచాయతీలలో నిర్వహించే ఉపాధి హామీ పథకం సామాజికతనికి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఏపీవో అశోక్ రెడ్డి కోరారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో సోమవారం ఉపాధి హామీ పథకం కింద 2023-2024 సం.లో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ సిబ్బంది, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో అశోక్ రెడ్డి, ఎస్ఆర్‌పి బుజ్జి మాట్లాడుతూ మంగళవారం నుంచి క్షేత్రస్థాయిలో సామాజిక తనకి పంచాయతీలలో సామాజిక తనిఖీ సిబ్బంది పనులు తనకి నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక తనిఖీ సిబ్బందికి రైతులు కూలీలు, మేట్లు, ప్రజా ప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సహకరించాలని కోరారు. మండల కంప్యూటర్ కార్యాలయం ద్వారా 2528పనులు చేపట్టి వాటికి గాను ఖర్చు

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో

రూ.8,93,51,986 చెల్లించడం జరిగిందన్నారు. శాఖల వారి పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా 47 పనులు చేపట్టి రూ.20900221 ఖర్చు చేశామన్నారు. అదేవిధంగా సర్వ శిక్ష అభియాన్ ద్వారా 3పనులకు రు.9,91,159ఖర్చు చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ ద్వారా 22పనులు చేపట్టగా రు.1,44,583 ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది, సామాజిక తనికి సిబ్బంది పాల్గొన్నారు.

స్కిల్ సెన్సెస్ సర్వేను విజయవంతం చేయండి

- ఎంపీపీ రెడ్డప్ప

ప్రజాశక్తి-పెద్దపంజాణి: స్కిల్ సెన్సెస్ సర్వేను విజయవంతం చేయాలని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో స్కిల్ డెవలప్మెంట్‌పై సచివాలయ ఉద్యోగస్తులకు శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీపీ రెడ్డప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి 59సంవత్సరాలలోపు ఉన్న స్త్రీ, పురుషుల నుంచి నైపుణ్యాభివృద్ధికి సంబంధించి సమగ్ర వివరాలతో సర్వే కార్యక్రమం త్వరలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో గుర్తించబడిన వాలంటీర్ల చేత నిరక్షరాశ్యులైన స్వయం సహాయక బృందాల సభ్యులకు వయోజన విద్య శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, రిసోర్స్ పర్సన్స్ హరిబాబు, ఏపిఎం మీరాబాయి, పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ జయచంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ సోమశేఖర్, వెలుగు సిసి బాబు పాల్గొన్నారు.

కుప్పం టౌన్: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావు సచివాలయ సిబ్బందితో పాటు పురపాలక సంఘం సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

ఆయన మాట్లాడుతూ గడపగడపకు నైపుణ్య గణనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. సచివాలయ సిబ్బంది, పురపాలక సిబ్బంది సమన్వయంతో ఈ సర్వే ను విజయవంతం చేయాలని సూచించారు.

సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశ మందిరంలో నైపుణ్య గణన కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి రిసోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బాల సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

తవణంపల్లి: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణనపై మండలంలోని అందరు సచివాలయ సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చెరకు పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చు

ప్రజాశక్తి-కార్వేటినగరం: రైతులు చెరుకు పంటలో అధిక దిగుబడును సాధించాలంటే కొత్త పద్ధతులను పాటించాలని శాస్త్రవేత్త భక్షిరామ్ అన్నారు. సోమవారం అన్నూరు గ్రామంలో సాగర్ షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైంటిస్ట్ మాట్లాడుతూ రెండున్నర అడుగుకు దూరంగా చెరుకును నాటాలన్నారు. క్రైన్ హెచ్‌వోడి వరదరాజన్ మాట్లాడుతూ పంటల మార్పిడి విధానం కూడా అవలంబిస్తే చెరుకు రైతులకు దిగుబడి అధికంగా వస్తుందన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వరరాజు మాట్లాడుతూ పంటలపై రైతులకు అవగాహన తప్పని సరిగా అవసరమని

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న శాస్త్రవేత్త భక్షిరామ్

పేర్కొన్నారు. క్రేన్ అధ్యక్షులు కృష్ణన్ మాట్లాడుతూ రైతులు వారి అభిప్రాయాలు కూడా రైతులకు సూచించాలన్నారు. కార్యక్రమంలో ఏవోలు దామోదరం, భక్తవత్సలు, ఫీల్డ్ ఆఫీసర్లు శంకర్ మూర్తి, మురళి, రాంబాబు, రైతులు లోకనాథరెడ్డి, దోరైరాజు, బాబు రెడ్డి, ధనగిరి రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఏకతా దినోత్సవం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ ఏకతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద ఈ దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఆర్థిక శాస్త్రం చరిత్ర విభాగాలు ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. చరిత్ర విభాగం ఉపన్యాసకులు డాక్టర్ శివయ్య, సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ దేశ ఏకీకరణలో కీలక పాత్ర పోషించిన విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన విజయోత్సవ సభ

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం డిగ్రీ కళాశాలలో రాజ్యాధికారం బ్లడ్ డోనర్స్ విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు హాజరయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజ్యాధికారం తరపున రక్త దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. సంస్థ ఆరంభం నుంచి ఇప్పటి వరకు 3000మందికి రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాధికారం బ్లడ్ డోనర్స్ నవీన్, సభ్యులను, రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో జనసేన కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త నరేష్, కళాశాల ప్రిన్సిపల్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చందం విద్యార్థులు

ప్రజాశక్తి-కుప్పం రూరల్: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు చందం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని పాఠశాల హెచ్ఎం మార్కొండ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకుప్పం మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం జిల్లాస్థాయి క్రీడా పోటీలు జరిగిందన్నారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో షూటింగ్ బాల్ క్రీడలో తమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పవన్, మోక్షిత్‌లు ఉత్తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు

విద్యార్థులతో ఉపాధ్యాయుల బృందం

తెలిపారు. వీరు ఈ నెల 9, 10 తేదీలలో కర్నూలులో జరగబోవు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, కమిటీ, విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

బాబుకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కుప్పం రూరల్: సీఎం చంద్రబాబును టీటీడీ పాలకమండలి నూతన సభ్యులు శాంతారామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి అధికారం చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా టిటిడి పాలకమండలిని నియమించడం జరిగింది. కాగా సీఎం నాయి బ్రాహ్మణ కులస్తులకు ఇచ్చిన హామీ మేరకు దేవస్థాన పాలకమండలిలో కుప్పం మండలం వసనాడు గొల్లపల్లికి చెందిన శాంతారామ్‌కు అవకాశం కల్పించారు. టిటిడి పాలకమండలి సభ్యునిగా తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపేందుకు సోమవారం కుటుంబ సమేతంగా సీఎంని కలిసినట్టు శాంతారామ్ తెలిపారు.

సీఎంని కలిసిన శాంతారామ్ కుటుంబ సభ్యులు

శ్రీ అభయవినాయక స్వామి దేవాలయం
ఎర్రగుంటపల్లి (గ్రా॥), వెదురుకుప్పం (మం॥), చిత్తూరు జిల్లా

e-Procurement Tender
NIT No. TTD-78022(31)/784/2022 Dt: 11.06.2024

దేవాలయ పున:నిర్మాణము పూర్తిచేయుట కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https:apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు.

ఇట్లు
ధర్మకర్త,
జి.మునిరత్నం రెడ్డి, సెల్:7702748049

IN THE COURT OF THE
9TH ADDITIONAL DISTRICT JUDOE, CHITTOOR
Arb OP No. 352/2023
Arb No. 528/ 2022

Between:
B. Lokesh ....Appellant
And
1. M/s. Shriram Trinsport finance Co. Ltd. and 2 others ..Respondents

NOTICE TO 3RD RESPONDENT

R3. E. Babu Reddy,
S/o. E. Narasimha Reddy,
Hindu, aged about 53 years,
resident of D.No. 1-85,
Thimmojipalli Village,
Bangarupalem Mandal,
Chittoor District.

Sir, The above OP is filed by the appellant against you and same is posted for your appearance on **21-11-2024.** Hence you are directed to appear before above said court on **21-11-2024 at 10.30 a.m** either in person or through your advocate and file your objection if any,otherwise the matter will be decided in your absence.

M.RAJESWARI
T.K.YOGESH BABU
Advocates for Appellant

IN THE COURT OF THE
HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION),CHITTOOR.
O.S.No.451 of 2022

Between:-
P.Mangamma and others ...Plaintiffs
And:-
G.Subramanyam and others ...Defendants

SUMMONS AND NOTICE TO D8/R8

To
D8/R8)
Smt.Sirisha, D/o Noorjahan,
1st street, Elementary school back side,
Yadamari Village and Mandal,
Chittoor District.

Madam,
Please take notice that the Plaintiffs filed the above suit for partition, allotment and separate possession of their legitimate share in the suit schedule properties and the plaintiffs also filed **IA.No.447/2023** to implead the government officials as parties add the suit, **IA.No.195/2024** the legal representatives of deceased 1st plaintiff in the suit and also **IA.No.196/2024** to add the legal representatives of the deceased 1st petitioner in **IA.No.447/ 2023.** The above said suit and all the IAs are posted to **29-11-2024** for your appearance. Therefore, you please be appear before the above court on **29-11-2024 at 10-30 A.M.** either by you personally or through your Advocate and file your objections if any, otherwise, the matter will be decided ex-parte according to law.

Sd/- U.SESHADRI NAIDU.
Advocate for Plaintiffs
Place:Chittoor, Date:03.11.2024

IN THE COURT OF THE
PRL. JUNIOR CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR
E.A.No. 60 of 2021
E.P.No. 6 of 2021
O.S.No.183 of 2016

Between:
Syed Ruknuddin (died) and others
... Petitioners/Proposed D.Hr 2 to 4
And:
M. Lalitha and others
..Respondents/Judgment debtors.

NOTICES TO
THE RESPONDENT NO.2 AND 3

To
1. M.Suresh Babu, S/o late R. Manikyam, **(R-2)**
D.No. 4-619, Bound Street, Greamspet,
Chittoor town and district.
2.M.Sudhakar,S/o late R.Manikyam,**(R-3)**
D.No. 4-619, Bound Street, Greamspet,
Chittoor town and district.

Please take notice that the petitioners filed the above petition in E.A.No.60 of 2021 to permit the who are legal repre sentatives of the deceased decree holder, as Decree holders 2 to 4 to the E.P proceedings in order to proceed further in the above E.P, on the file of the above said court against both you and another. The said petition stands posted to **04.12.2024** for your appearance before the above said Hon'ble Court. Please attend before the above said Court on **04.12.2024 at 10-30 a.m.** either in person or through your counsel and to file your objections if any, failing which the matter will be decided exparte.

C. SURESH REDDY,
Advocate for Plaintiff.
Place: Chittoor, Date: 04.11.2024

THE COURT OF THE
PRINCIPAL DISTRICT JUDGE/
GUARDIAN TRIBUNAL OF CHITTOOR
G.W.O.P.No.325 of 2024

Between:
1.M.MUSTHAFA S/o Modheen Saheb, Muslim aged about 61 years,
2.Minor M.UMAR S/o Late M.Jawid Basha.
3.Minor M.SHAHID,S/o Late M.Jawid Basha
All are residing at D.No.3-122,Agarampalli Village,Kanipakkam,Irala Mandal,
Chittoor District ...Petitioners
And :
NIL ...Respondents

GENERAL NOTICE

As per the orders of the Hon'ble Prl. District Judge, Chittoor, I am giving this public notice to the general public, that the petitioner in the above case being the Grand father M.Musthafa and guardian of his Grand sons minor M.Umar, aged 7 years and Minor M.Shahid. Aged 2 years Sons of Late M.Jawid Basha has filed the above case seeking permission to get employment benefits of Late M.Jawid Basha from his employer BIO-CON Limited and concerned Employees Provident Fund Authorities, Bengaluru for the welfare and benefit of the minors. If any body has any claims or objections over the Employment amounts of Late M.JAWID BASHA, shall appear before the said court on **28.11.2024 at 10.30 A.M.** and file your objections if any, otherwise the court will pass appropriate orders.

V.SURESH BABU.
Advocate for the Petitioners
Place. Chittoor, Date 02-11-2024

అవినీతి రహిత సమాజ నిర్మాణంపై గ్రామసభ

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వారం రోజులుగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 'అవినీతి రహిత సమాజాన్ని ఏ విధంగా స్థాపించాలి?' అనే అంశంలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఈరోజు విజిలెన్స్ అవేర్నెస్ వీక్, రాష్ట్రీయ సేవా సమితి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్–2 ద్వారా తిరుపతి జిల్లాలోని నారావారిపల్లెలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ సెల్ కోఆర్డినేటర్ డా.ఏ చందులాల్ మాట్లాడుతూ అవినీతిని మనం ఏ విధంగా ఎదుర్కోవచ్చు? విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ద్వారా అవినీతిని ఎదుర్కొనేందుకు మనకు సలహాలు సూచనలు ఏమిటి? అనే అంశం పైన వివరించారు. ఈ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించవచ్చని తెలిపారు. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ అడిషనల్ కోఆర్డినేటర్ డా. సీతారాం శర్మ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కనపాల కుమార్ మాట్లాడుతూ అవినీతిని మనం గ్రామ స్థాయి నుంచి ఎదుర్కొనడం మొదలు పెడితే మన ఊరు, మన ప్రాంతమంతా ఉన్నత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని, అవినీతిని ప్రశ్నించడంలో ఎట్టి పరిస్థితుల్లో మనం వెనకడుగు వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ సహాయకుడు బి.రవి నాయుడు, నారావారిపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.

డిజిని సన్మానిస్తున్న అప్సా నాయకులు

డిజికి ఘన సన్మానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నిమాపక డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాపరెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) రాష్ట్ర అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్స్ లో ఫైర్ సేఫ్టీ సమస్యలను డీజికి వివరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేష్, బాబా రమేష్, మురళి, చంద్ర, రవి కుమార్ పాల్గొన్నారు.

పుత్తూరు రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా: డిఎస్‌పి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు రైల్వే స్టేషన్ లో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని రైల్వే రేణిగుంట డిఎస్‌పి హర్షిత అధికారులను ఆదేశించారు. సోమవారం పుత్తూరు రైల్వే స్టేషన్ ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో ఎలాంటి నేరాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రైలు నుంచి మత్తు పదార్థాలు రవాణా జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ యశ్వంత్ కుమార్, ఎస్ఐ రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన 'విజిలెన్స్ అవేర్నెస్ వీక్'

ప్రజాశక్తి - క్యాంపస్ : భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు గతవారం రోజులుగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో నిర్వహిస్తున్న విజిలెన్స్ అవేర్నెస్ వీక్ కార్యక్రమం సోమవారం విశ్వవిద్యాలయంలోని ప్రముఖ చెలికాని అన్నారావు సభా భవనం లో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ విసి ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ మన భారతదేశాన్ని అవినీతి రహిత దేశంగా నిర్మాణం చేయడమే ఈ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లక్ష్యం. ప్రస్తుత కాలంలో ప్రతి చోటా అవినీతి మహమ్మారిగా వ్యాపించిందని ఆ అవినీతిని మనం కూకటివేళ్లతో పెకిలించి, ఉత్తమ నీతి సమాజాన్ని స్థాపించాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నైతిక బాధ్యత కలిగి వారు చేసే కార్యాలలో నిబద్ధత కలిగి ముందుకు వెళితే అవినీతికి ఆస్కారమే లేదని వివరించారు. అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో బహుమతులు పొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సును అమలు చేయాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసును అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మునివేలు పేర్కొన్నారు. నగరి నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా కార్యదర్శి మునివేలు నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ వావిళ్ల శివయ్య ఆధ్వర్యంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ల సిఫార్సు మేరకు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని పుత్తూరు, వడమాల పేట తహశీల్దారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల దినం క్రమం తప్పకుండా దళిత గ్రామాలలో అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో జరిపి గ్రామాల్లో నెలకొన్న అంటరానితనాన్ని పోగొట్టేలా ఈ సమావేశాన్ని మండల తహశీల్దారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని కోరారు. రెండు మండలాలు పుత్తూరు, వడ మాల పేట మండలాల తహశీల్దారులకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ పుత్తూరు మండలం అధ్యక్షుడు నీరుపాకు వినోద్ కుమార్ , వడమాలపేట మండలం అధ్యక్షుడు వావిళ్ల అజిత్ , ఉపాధ్యక్షుడు దాము, గోవిందరాజులు, మణి పాల్గొన్నారు.

గుండోడు కనుమ రోడ్డు ఏర్పాటుకు పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -రామచంద్రపురం: పూర్వం కార్వేటినగరం రాజులు రాకపోకలు సాగించిన గుండోడు కనమ రాజుల బాటకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో నేటికీ మహర్దశ ప్రాప్తించనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రాపురం మండలం నెన్నూరు నుండి తాటి తోపు కండ్రిగ వరకు ఉన్న గుండోడు కనుమ రోడ్డు అభివృద్ధికి చంద్రగిరి నియోజకవర్గ పంచాయతీరాజ్ డిఈ ప్రభాకర్ రెడ్డి, ఏఈ చిన్నయ్యలు సోమవారం పరిశీలించారు. 2021లో వచ్చిన భారీ వర్షాలకు రాయల చెరువు పూర్తిగ నిండటంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఆ సమయంలో గుండోడు కనుమ రాజుల బాట ప్రజల రాకపోకలకు ఎంతో దోహద పడింది. ఎన్నికల ప్రచార సమయంలో ప్రస్తుత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామాలకు వచ్చిన సందర్భంలో ప్రజలు గుండోడు కనుమ రాజ బాటను గురించి ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. కార్వేటి నగరం రాజులు శిస్తు వసూలు చేయటానికి తాటి తోపు కండ్రిగ నుంచి నెన్నరీరు వరకు గుండోడు కనుమ లో రాళ్లు పేర్చి బాట ఏర్పాటు చేశారని, అటు పిమ్మట తమిళనాడు నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే శ్రీవారి భక్తులు కూడా ఈ దారినే నడిచి తిరుమలకు వెళ్లే వారిని వివరించారు. రామచంద్రాపురం, రాయల చెరువు,కుప్పం బాదురు మార్గంలో రోడ్లు భవనాల శాఖ రహదారి ఏర్పాటు చేయడంతో గుండోడు కనుమ దారి మనుగడలో లేకుండా పోయిందని తెలిపారు. రాయల చెరువు నిండిన సమయంలో ప్రధాన రహదారి పూర్తిగా నీటమునుగు తున్నందున గుండోడు కనుమ రహదారి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు కోరిన విధంగా రహదారిని అభివృద్ధి చేయటానికి ఎమ్మెల్యే నాని పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో వివరంగా చర్చించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని కోరిక మేరకు అధికారులు తాటితోపు కండ్రిగ నుంచి గుండోడు కనుమ లోని పాత రాజబాట ద్వారా నెన్నరీరు వరకు నడిచి వచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ డి ఈ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డును అభివృద్ధి చేస్తే తిరుపతి పచ్చికాపల్లం మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని చెప్పారు. 2.5 కిలోమీటర్ల దూరం ఉందని దీనికి అంచనాలు తయారు చేసి ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపడతామన్నారు. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు గుండోడు కనమను పరిశీలించడంతోనే పురాతన రాజుల బాటకు మహర్దశ ప్రాప్తించే క్రమం లో మొదటి అడుగు పడిందని ఈ ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చటంలో భాగమేనన్నారు.

తాగునీరు వృథా..!

వృధాగా రహదారిపై పోతున్న తాగునీరు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ నీలావారిపల్లె గ్రామం నందు త్రాగునీటి పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు వృధాగా పోతూ రోడ్డుపైన ప్రవహిస్తూ ఉన్నాయి. నీలావారిపల్లె, గన్నవారిపల్లె గ్రామాలకు త్రాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్ గత ఐదు రోజుల క్రితం పగిలిపోయింది. దీంతో రెండు గ్రామాలలోని గృహాలకు తాగునీటిని సరఫరా చేసేటప్పుడు నీరు వృధాగా పోతూ ఉండడం, రోడ్డుపై ప్రవహిస్తూ ఉండడం కనిపిస్తూఉంది. పంచాయతీ వారు స్పందించి పైపులైన్ బాగు చేసి తాగు నీటిని వృధా కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మానవ కంప్యూటర్‌గా శకుంతలాదేవి

- ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం వేణు రెడ్డి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మానవ కంప్యూటర్ శకుంతల దేవి అని ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం వేణు రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని టేకుమంద జెడ్పీ ఉన్నత పాఠశాలలో మానవ కంప్యూటర్‌గా పేరుగాంచిన శకుంతలా దేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం వేణురెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు దేవకీ, కేశవులు మాట్లాడుతూ శకుంతలదేవి గణితంలో ఎన్నో పరిశోధనలు చేపట్టి గణితమును సులభతరంగా చేశారని ఆమె సేవలు గణితానికి మరవలేనిది అన్నారు. విద్యార్థులు శకుంతలదేవి జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షంషీర్ ఖాన్, వెంకటస్వామి, వెంకటరమణ, జయప్రకాష్, విజయకుమారి, అన్నపూర్ణ దేవి, శుభలక్ష్మిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని సూరయ్యగారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్బాల్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ తెలిపారు. బంగారుపాళ్యం మండలం ఎగువ రాగిమాను పెంట పాఠశాలలో అండర్ 14, అండర్ 17 సాఫ్ట్బాల్ సెలక్షన్స్ నిర్వహించగా 14 విభాగంలో ఎం మధుప్రియ 8తరగతి, అండర్ 17 విభాగంలో మహా విష్ణువర్ధన్9 తరగతి, స్టాండ్ బయల్గా అనన్య, అనీయ రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. అండర్ 14 విభాగంలో పాల్గొనే వారు అరగొండ అపోలో స్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని, అండర్ 17 విభాగంలో పాల్గొనే అబ్బాయిలు గుంతకల్‌లో అండర్ 17 విభాగంలో పాల్గొనే అమ్మాయిలు కాకినాడలో ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఆధార్ సవరణల కోసం కిక్కిరిసిన సచివాలయం

ప్రజాశక్తి-సోమల: పాఠశాలల్లో, కళాశాలలో చదివే విద్యార్థుల పూర్తి వివరాలను ఆపార్‌లో నమోదు చేసే నిమిత్తం ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నిబంధనల ప్రకారం మండలంలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు తమ ఆధార్ కార్డులోని వివరాలు స్కూల్ రికార్డులోని వివరాలు జనన ధ్రువీకరణ పత్రంలోని వివరాలు అన్ని ఒకేలా ఉండే విధంగా నమోదు చేయాల్సి రావడంతో చాలామందికి ఆధార్లో ఒక విధంగా పాఠశాల రికార్డులలో మరో విధంగా జనన ధ్రువీకరణ పత్రంలో ఇంకో విధంగా ఉండడంతో వీటి సవరణల కోసం అటు పాఠశాలలకు, సచివాలయాలకు, మీ సేవా కేంద్రాలకు, రెవిన్యూ మరియు ఎంపీడీవో కార్యాలయాలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు క్యూ కడుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని బజారు వీధిలో ఉన్న సచివాలయంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆధార్ సవరణల కోసం అధిక సంఖ్యలో రావడం కనిపించింది. ఆవుల పల్లె సచివాలయంలోని ఆధార్ సెంటర్లో వివరాలు

సోమల సచివాలయంలో దృశ్యం

నమోదు చేసే సచివాలయ ఉద్యోగి బదిలీపై వెళ్లడంతో మరొకరు ఆస్థానంలో బాధ్యతలు నిర్వర్తించేందుకు ఎవరు రాకపోవడంతో పెద్ద ఉప్పరపల్లి ఆవులపల్లి అన్నెమ్మ గారి పల్లి సోమల, ఇరికిపెంట, సూరయ్యగారిపల్లి తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు సోమల సచివాలయానికి వచ్చి గంటల తరబడి వేసి ఉండి తమ రికార్డులను సరిచూపించుకుని సవరణలు చేయించుకొని వెళ్లడం కనిపించింది. కాగా పూర్తి వివరాలు అన్ని సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాల్సి రావడంతో తల్లిదండ్రులు విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలు ఆందోళనగా కనిపించడం కనిపించింది.